# నిర్గమ కాండము 20వ అధ్యాయము

## దేవుడు ఇచ్చిన పది ఆజ్ఞలు

1 దేవుడు ఈ ఆజ్ఞలన్నియు వివరించి చెప్పెను. 2 – నీ దేవుడనైన యెహోవాను నేనే, నేనే దాసుల గృహమైన ఐగుప్తుదేశములో నుండి నిన్ను వెలుపలికి రప్పించితిని; 3 నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు. 4 పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు. 5 ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషము గల దేవుడను; నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారులమీదికి రప్పించుచు 6 నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యితరముల వరకు కరుణించు వాడనై యున్నాను. 7 నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింప కూడదు; యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపువానిని నిర్దోషిగా ఎంచడు. 8 విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచు కొనుము. 9 ఆరు దినములు నీవు కష్టపడి నీ పని అంతయు చేయవలెను. 10 ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతిదినము. దానిలో నీవైనను నీ కుమారుడైనను నీ పశువైనను నీ యిండ్లలో నున్న పరదేశియైనను ఏపనియు చేయకూడదు. 11 ఆరు దినములలో యెహోవా ఆకాశమును భూమియు సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి, యేడవ దినమున విశ్రమించెను; అందుచేత యెహోవా విశ్రాంతి దినమును ఆశీర్వదించి దాని పరిశుద్ధపరచెను. 12 నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములోములో నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము. 13 నరహత్య చేయకూడదు 14 వ్యభిచరింపకూడదు 15 దొంగిల కూడదు 16 నీ పొరుగువాని మీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు 17 పొరుగువాని యిల్లు ఆశింపకూడదునీ పొరుగువాని భార్యనైనను అతని దాసునైనను అతని దాసియైనను అతని యెద్దునైనను అతని గాడిదనైనను నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు అని చెప్పెను. 18 ప్రజలందరు ఆ ఉరుములు ఆ మెరుపులు ఆ బూర ధ్వనియు ఆ పర్వతధూమమును చూచిరి ప్రజలు చూచి తొలగి దూరముగా నిలిచి మోషేతో ఇట్లనిరి 19 – నీవు మాతో మాటలాడుము మేము విందుము; దేవుడు మాతో మాటలాడిన యెడల మేము చనిపోవుదుము 20 అందుకు మోషే – భయపడకుడి; మిమ్ము పరీక్షించుటకును, మీరు పాపము చేయకుండునట్లు ఆయన భయము మీకు కలుగుటకును, దేవుడు వేంచేసెనని ప్రజలతో చెప్పెను. 21 ప్రజలు దూరముగా నిలిచిరి. మోషే దేవుడున్న ఆ గాఢాంధ కారమునకు సమీపింపగా

**Exodus 20;*****The commandments of the first table*** 20:1 And God spake all these words, saying, 20:2 I *am* the LORD thy God, which have brought thee out of the land of Egypt, out of the house of bondage. 20:3 Thou shalt have no other gods before me. 20:4 Thou shalt not make unto thee any graven image, or any likeness *of any thing* that *is* in heaven above, or that *is* in the earth beneath, or that *is* in the water under the earth: 20:5 Thou shalt not bow down thyself to them, nor serve them: for I the LORD thy God *am* a jealous God, visiting the iniquity of the fathers upon the children unto the third and fourth *generation* of them that hate me; 20:6 And shewing mercy unto thousands of them that love me, and keep my commandments. 20:7 Thou shalt not take the name of the LORD thy God in vain; for the LORD will not hold him guiltless that taketh his name in vain. 20:8 Remember the sabbath day, to keep it holy. 20:9 Six days shalt thou labour, and do all thy work: 20:10 But the seventh day *is* the sabbath of the LORD thy God: *in it* thou shalt not do any work, thou, nor thy son, nor thy daughter, thy manservant, nor thy maidservant, nor thy cattle, nor thy stranger that *is* within thy gates: 20:11 For *in* six days the LORD made heaven and earth, the sea, and all that in them *is,* and rested the seventh day: wherefore the LORD blessed the sabbath day, and hallowed it. 20:12 Honour thy father and thy mother: that thy days may be long upon the land which the LORD thy God giveth thee. 20:13 Thou shalt not kill. 20:14 Thou shalt not commit adultery. 20:15 Thou shalt not steal. 20:16 Thou shalt not bear false witness against thy neighbour. 20:17 Thou shalt not covet thy neighbour's house, thou shalt not covet thy neighbour's wife, nor his manservant, nor his maidservant, nor his ox, nor his ass, nor any thing that *is* thy neighbour's. 20:18 And all the people saw the thunderings, and the lightnings, and the noise of the trumpet, and the mountain smoking: and when the people saw *it,* they removed, and stood afar off. 20:19 And they said unto Moses, Speak thou with us, and we will hear: but let not God speak with us, lest we die. 20:20 And Moses said unto the people, Fear not: for God is come to prove you, and that his fear may be before your faces, that ye sin not. 20:21 And the people stood afar off, and Moses drew near unto the thick darkness where God *was.*

## విగ్రహారాధన నిషేధితము

22 యెహోవా మోషేతో ఇట్లనెను – ఇశ్రాయేలీయులతో ఈలాగు చెప్పుము – నేను ఆకాశమునుండి మీతో మాటలాడితినని మీరు గ్రహించితిరి. 23 మీరు నన్ను కొలుచుచు, వెండి దేవతలనైనను బంగారు దేవతలనైనను చేసికొనకూడదు. 24 మంటి బలి పీఠమును నా కొరకు చేసి, దాని మీద నీ దహన బలులను సమాధాన బలులను నీ గొఱ్ఱెలను నీ యెద్దులను అర్పింపవలెను. నేను నా

నామమును జ్ఞాపకార్ధముగా నుంచు ప్రతిస్థలములోను నీ యొద్దకు వచ్చి నిన్ను ఆశీర్వ  దించెను. 25 నీవు నాకు రాళ్లతో బలిపీఠమును
చేయునప్పుడు మలిచిన రాళ్లతో దాని కట్టకూడదు; దానికి నీ పనిముట్టు తగలనిచ్చిన యెడల అది అపవిత్రమగును. 26 మరియు నా
బలిపీఠము మీద నీ దిగంబరత్వము కనబడక యుండునట్లు మెట్లమీదుగా దానిని ఎక్కకూడదు.

***Idolatry again forbidden.*** 20:22 And the LORD said unto Moses, Thus thou shalt say unto the children of Israel, Ye have seen that I have talked with you from heaven. 20:23 Ye shall not make with me gods of silver, neither shall ye make unto you gods of gold. 20:24 An altar of earth thou shalt make unto me, and shalt sacrifice thereon thy burnt offerings, and thy peace offerings, thy sheep, and thine oxen: in all places where I record my name I will come unto thee, and I will bless thee. 20:25 And if thou wilt make me an altar of stone, thou shalt not build it of hewn stone: for if thou lift up thy tool upon it, thou hast polluted it. 20:26 Neither shalt thou go up by steps unto mine altar, that thy nakedness be not discovered thereon.